"ఆనకట్ట జీవితం ముగిసి చాలాకాలమైంది. దీనిని బలపరచడంకోసం రక్షణ చర్యలు తీసుకోకపోతే, బ్యారేజ్ నిర్మించేవరకు ఆనకట్ట నిలవకపోవచ్చు."

బ్యారేజి ఎక్కడ నిర్మించాలి?

గోదావరిపై బ్యారేజ్ ఎక్కడ నిర్మించాలన్న విషయమై మిత్రా కమిటీ ఎటువంటి సిఫారసు చేయలేదు.

ఆ విషయంలో ఇంకా పరిశీలన జరపవలసి ఉంది. అందుకు సమయం, నిర్మాణ సమయాలు తదితరాలు చేయవలసి ఉంటుంది అని తెలియచేశారు.

ప్రమాదకర స్థితి

ఆనకట్ట ప్రస్తుతం ఎంత దుర్భర స్థితిలో ఉందో వెల్లడిస్తూ మిత్రాకమిటీ ఈవిధంగా తెలియజేసింది.

"రిజర్వాయరులో నీరు నిలవడానికి తగిన సంకేతాలు ఆనకట్టకు ఎక్కడా లేవు. ఆనకట్ట మీద నుండి పొంగిపారే నీటి వత్తిడిని తట్టుకొనే విధంగా ఆనకట్ట దిగువ వస్తూ లేదు. బలహీనపడి గుండ్రుపడింది. అందుచేత ఈనాడు ఆనకట్ట కాపాడడానికి నీరు అంచెంచెగ్గుతున్నదన్న సురక్షిత పరిస్థితిలోలేదు.

ఈ ఆనకట్టరక్షణ నిమిత్తం ఇప్పుడు కట్టడం ఎక్కడి తలపెట్టినా కొన్ని సంవత్సరాలు పడుతుంది. అందుచేత ప్రస్తుతం ఉన్న ఆనకట్ట కట్టడాన్ని ఏ విధంగా బలపరచగల

దక్షిణ వియత్నాంలో నిర్బంధ సైనిక శిక్షణ

దేశ రక్షణ కంటూ కొత్త ప్రభుత్వం ఆర్భాటం

సైగాన్, జూన్ 19

పౌర పరిపాలన పునరుద్ధరణ అంటూ సైగాన్‌లో యేర్పడిన కొత్త ప్రభుత్వ ప్రధాని క్యాట్ నేడు దేశంలో యిప్పటి స్థితి యేర్పడినట్లు ప్రకటించాడు.

శత్రు దాడుల్నుంగల పౌరులందరూ సైన్యంలో చేరాలని నిర్ణయించాడు.

పౌరులందరికీ ఆయుధాలిచ్చి దేశ వ్యవహారం కాపాడుతామని ప్రకటించాడు.

గెరిల్లాలచే రెండు హెలికాప్టర్ల కూల్చివేత

సైగాన్, జూన్ 19

సైగాన్‌కు ఈశాన్యంగా 450 కిలోమీటర్ల దూరంలో సైనిక సరఫరాలు నిర్వహిస్తున్న ఒక అమెరికన్ హెలికాప్టర్‌పై యీ రోజు మధ్యాహ్నం గెరిల్లాలు కాల్పులు జరిపారు.

పరిణామంగా అది నడుగున సైగాన్‌వైపుకి పోలిపోయింది.

సోవ్‌మట్ విమానాశ్రయంలో యీ రోజే మరో హెలికాప్టర్ కూడా కూలిపోయింది. ఇందుకు కారణమేమో తెలియరావడం లేదని అధికారులు అంటున్నారు. ఈ సందర్భంలో ఒక వైమానికుడుతీవ్రంగా గాయపడ్డాడు.

సైనిక చర్యల్లో నిగ్రహం చూపాలట!

కామన్వెల్తు శాంతి సంఘం విజ్ఞప్తి తీరు

లండన్, జూన్ 19

విదేశాల్లో మర్దన పడుతున్న పక్షాల వారంతా సైనిక చర్యల విషయంలో అత్యంత నిగ్రహం చూపాలి. పోరాట విరమణ సాధించేటందుకు యిది అవసరం అంటూ కామన్వెల్తు శాంతిసంఘం నేడొక ప్రకటన జారీ చేసింది.

తాము యీ విధానానికి సంబంధించినఅన్ని పక్షాలవారు చెప్పే విషయాలను సావధానంగా వింటామని యీ సంఘంలో సభ్యులైన బ్రిటిష్ ప్రధాని విల్సన్, పనామా, నైజీరియా ట్రినిడాడ్ నాయకులు యీ ప్రకటనలో చెప్పారు.

కామన్వెల్తు ప్రధానుల చర్చలు

వియత్నాం గురించి

లండన్, జూన్ 18

కామన్వెల్తు సభ సోమవారంనాటికి వాయిదా పడడ తో బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిన్నరాత్రి మంత్రి తమ గ్రామీణ ప్రాంత నివాసమైన చెకర్స్‌లో సభ్యదేశాల ప్రతినిధులతో విడివిడిగా సంభాషణలు ప్రారంభించాడు.

ఆయన నిన్న రాత్రి చాలా ప్రొద్దు పోయే వరకు పనా అధ్యక్షునితోనూ, ట్రినిడాడ్, భారత, కెనడా దేశాల ప్రధానులతోనూ, వియత్నాం సమస్యపై సంభాషణలు జరిపారు.

ఈ రాత్రి పాకిస్తాన్ అధ్యక్షుని రోనూ, ఆస్ట్రేలియా ప్రధానితోనూ ఆయన సంభాషిస్తారు.

ఈ సంభాషణల ఫలితంగా వారాంతంలోగా వియత్నాం సమస్యపై కామన్వెల్తు శాంతి పక్షం నిర్దిష్ట రూపం ధరించగలదని అనుకుంటున్నారు.

శాంతి సంఘం పనికి ఆటంకం ఏర్పడకుండా చేసేటందుకు, అవాంతరాలూ లేకుండా పెకింగ్ మొదలైన అన్నిపక్షాలకు ఆమోదయోగ్యమయ్యే ఉండుకునేలా విల్సన్ దాని నాయకత్వం నుండి తప్పుకోవడానికి కూడా సిద్ధపడుతున్నట్లు రాజకీయ పరిశీలకులు ఊహిస్తున్నారు. తాను ఆ సంఘంలో వున్నా లేకపోయినా వియత్నాం సంబంధి ప్రమాణ సమస్య పరిష్కారంలో కామన్వెల్తు తన పాత్రను నిర్వహించ గలగాలనే పదదేశంలోనే ఆయన యిందుకు సుముఖత వెల్లడిస్తున్నారట.

శాంతి సంఘానికి విల్సన్ నాయకత్వం వహించడం గురించి తీవ్రంగా అర్థంతరపెట్టిన ఆస్ట్రేలియా అధ్యక్షుడు సైగాన్‌లో వచ్చిన రాజా పరిణామాలపట్ల, ఆస్ట్రో ఆసియా మహాసభ వియత్నాం సమస్య గురించి శ్రద్ధ తీసుకోనే అవకాశం లేకుండన, తన వైఖరిని మార్చుకొని కంత మెత్తబడగలరని పరిశీలకులు భావిస్తున్నారట!

కామన్వెల్తు ప్రధానకార్యదర్శిగా జార్జి ఇవాన్ స్మిత్?

న్యూయార్క్, జూన్ 18

కామన్వెల్తు కార్యాలయం ప్రధాన కార్యదర్శిగా ఆస్ట్రేలియాకు చెందిన జార్జి ఇవాన్ స్మిత్‌ను నియమించే సూచన లున్నాయి.

ప్రస్తుతం ఆయన బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి ఆఫ్రికా సాంకేతికాభివృద్ధిరోత్తు ప్రాంతీయ ప్రతినిధిగా వుంటున్నాడు.

స్మిత్ స్థానంలో బ్రిటన్‌కు చెందిన రిచర్డ్ మండ్‌ను నియమించే సూచనలున్నాయి

శ్రీ సంజీవరెడ్డి పారిస్ ప్రయాణం

పారిస్, జూన్ 19

పశ్చిమజర్మనీలో నాలుగు రోజుల పాటు పర్యటించి, పారిస్‌లో ఆడ్జిగ్ మహాసభలకు యితర పశ్చిమజర్మనీ అధికారులతో సంభాషణల పూర్తి చేసుకొని భారత ఉప్పుగనులమంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ రోజు విమానంలో పారిస్ బయలుదేరారు.

పశ్చిమ జర్మనీలో పున్న అల్యూమినియం కర్మాగారాన్ని యితర ఉప్పుకర్మాగారాలను శ్రీ రెడ్డి సందర్శించారు.

లుడ్విగ్ ఎర్‌హార్డ్‌తో శ్రీ సంజీవరెడ్డి భేటీ

పారిస్, జూన్ 18

భారత ఉప్పు, గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ రోజు పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ లుడ్విగ్ ఎర్‌హార్డ్‌ను కలుసుకొని సంభాషించారు. శ్రీ రెడ్డితోపాటు భారత రాయబారి శ్రీ నమోరన్ బెర్లిన్ గూడా వున్నారని భారత రాయబార కార్యాలయ అధికారి చెప్పారు.

భారత పరిశ్రమలను పశ్చిమ జర్మనీ చేస్తున్న సహాయానికి శ్రీ రెడ్డి ఎర్‌హార్డ్‌కు అభినందనలు తెలియజేశారు. ఇరువురు దేశాల మధ్య సౌహార్ద సంబంధాలు కొనసాగించదగినవన్న అభిలాషాన్ని ఎర్‌హార్డ్ వ్యక్తం చేశారు.

రు. 13 కోట్ల వ్యయంతో పంజాబ్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ

చండీఘర్, జూన్ 18

ప్రయివేటు రంగంలో నంగల్ వద్ద 13 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆమోదించింది. రోజు 2 వేల టన్నుల న్యూస్‌ప్రింటును ఈఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తుంది. 10 వేల మందికి పని కల్పించే యీ ఫ్యాక్టరీ 1967 నుండి ఉత్పత్తి ప్రారంభిస్తుందని అనుకుంటున్నారు.

విదేశీ యుద్ధ నౌకలకు సౌకర్యాల హెచ్చరిక

జకార్తా, జూన్ 18

ఇండోనేషియా సముద్ర జలాలలో ప్రవేశించిన విదేశీ యుద్ధ నౌకలపై కాల్పులు జరపవలసిందిగా అధ్యక్షులు సౌకర్యాల ఉత్తర్వులు జారీ చేశారు

అధిక ధరల అలవెన్సులో కోతకు నిరసనగా సమ్మె

పశ్చిమ బెంగాల్ జౌళి, ఇంజనీరింగ్ కార్మికుల సదస్సు నిర్ణయం

కలకత్తా, జూన్ 18

జూన్ 11 న కలకత్తాలో పశ్చిమ బెంగాల్ జౌళి కార్మికుల ఇంజనీరింగ్ కార్మికుల సదస్సు జరిగింది. వినిమయవస్తువుల ధరల సూచీ పడిపోయిందంటూ అధికధరల అలవెన్సులో కోతపెట్టినందుకు జూనెల 28 న నిరసన సమ్మెచేయాలని ఆ సదస్సు నిర్ణయించింది.

వినిమయవస్తువుల ధరలసూచీ క్రోడీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించటకుగాను నిపుణులతో కూడిన ఒక సంఘాన్ని వెంటనే నియమించి వలసిందిగా సదస్సుకోరింది.

1965 మొదటి మూడు మాసాలకు ప్రభుత్వం తయారు చేసిన కలకత్తా కార్మికుల వినియోగవస్తువుల ధరల సూచీలో ని 27 పాయింట్లు పడిపోయినట్లు సూచించింది.

ధరల సూచీలో ధరలు తగ్గిపోయినట్లు సూచించినందువల్ల అధిక ధరల అలవెన్సులో కోత కలిగింది. 5-40 జౌళి కార్మికులకు నెలకి 5-20 ఇంజనీరింగు కార్మికులకు పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర వ్యాపితంగా తగ్గిపోతాయి.

మే 1, 1965 నుండి అధిక ధరల అలవెన్సులో కోత ప్రారంభిస్తారు.

మే 25 న 90 జౌళి పరిశ్రమలకు, యింజనీరింగు పరిశ్రమలకు సంబంధించిన కార్మికులు సరవున సుమారు 500 మంది ప్రతినిధులు. అధిక ధరల అలవెన్సులో కోతపెట్టినందుకు నిరసన తెలియచేయడానికి లేబరు కమిషనరు అధికారి రాయబారం వెళ్ళారు.

రాయబార వర్గానికి శ్రీ హెచ్. బెనర్జీ, అరుణ్ సేన్, రాయ్‌సేన్, దినేన్ భట్టాచార్య యం.పి. నిహార్ ముఖర్జీలు నాయకత్వం వహించారు.

వినిమయ వస్తువుల ధరలసూచీ సమగ్ర పరిశీలన ఇంకా జరపవలసి వుండగా అధిక ధరల అలవెన్సులో కోతను అనుమతించరాదని రాయబారవర్గ ప్రతినిధులు కోరారు.

ధరలసూచీ క్రోడీకరణ కేంద్ర ప్రభుత్వ గణాంకాల సంస్థ బాధ్యత అని, అందుచేత రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయంలో కలుగ చేసుకోలేదని తెలియజేశారు.

ధరల సేకరణ ఏజెన్సీలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుబంధించబడి వుండగా, నీ ఘాలో పని కార్మిక సమాచార సంస్థ లెక్కకట్టడం మాత్రమే చేస్తాయి. అందుచేత రాష్ట్రప్రభుత్వం యీ విషయంలో ఏ నేమీ చేయలేనంటూ తప్పుకోవడమనేది సృష్టం.

కార్మిక సమాచారసంస్థ తయారుచేసే ధరల సూచీలోని తప్పులను సంబంధించిన పరిశీలనకు ధర్మిధరల సూచీని నిపుణుల సంఘం జరిపిన పరిశీలనపై ఆధారపడి వుండాలని తెలుస్తోంది. కొన్ని నెలల క్రితమే యీ సంఘం చేయడానికి పూనుకున్నప్పటికీ, ప్రభుత్వం ఆ సంఘం నియమించిన నివేదికను యింకా ప్రకటించలేదు.

పశ్చిమ బెంగాల్ జౌళి కార్మికులకు, ఇంజనీరింగు కార్మికులకు యిచ్చే అధికధరల అలవెన్సు తగ్గిపోతే, 60 శాతం కంటె హానా తప్పదు. మార్కెట్లో ధరలు అధికంగా పడిపోతే అలవెన్సు కోతపడ్డ మంయిది.

కామన్వెల్తు ప్రధానులకు బ్రిటిష్ ప్రధాని విందు

లండన్, జూన్ 18

ఇక్కడకు 25 మైళ్ళ దూరంలో వున్న బ్రిటిష్ ప్రధాని నివాసానికి నేటి సాయంత్రం కామన్వెల్తు ప్రధానులసమావేశం ముగియగానే ప్రధాని కాత్రి వెళ్ళారు.

ప్రధాని కాత్రి నేటిరాత్రి అక్కడనే వుంటారు.

బ్రిటిష్ ప్రధాని గ్రామీణ ప్రాంతంలోని తన గృహానికి ప్రధాని కాత్రితోపాటు కెనడా, పనామా, ట్రినిడాడ్, ఇండియా ప్రధానులను కూడా విందుకు ఆహ్వానించాడు.

రేపు ఉదయం ప్రధాని కాత్రి తిరిగి లండన్‌కు వస్తారు. కనుక కచ్ సమస్యపై బ్రిటిష్, భారత ప్రధానుల మధ్య ముఖ్యమైన సంభాషణలు సాధ్యంకావని తెలుస్తున్నది.

రేపు సాయంత్రం బ్రిటిష్ ప్రధానికి పాక్ అధ్యక్షుడు అలవిగా వుంటాడు.

పంజాబ్ హౌస్ సర్జన్ల సమ్మె విరమణ

చండీఘర్, జూన్ 18

అమృతసర్ రి. జె. హాస్పిటల్‌లోనూ, పంజాబ్ ప్రభుత్వ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోనూ పని చేస్తున్న జూనియర్ డాక్టర్లు నిర్వహిస్తున్న సమ్మె యీ రోజు విరమించబడింది. పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీరామకిషన్ నేడు పత్రికా విలేకరులకు తెలిపి చేశారు.

పంజాబ్ ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ పరిశీలించగా రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలోనూ జరిగిందని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ పుష్పాగోయల్ ఇక్కడ తెలియజేశారు

బీహార్ ఆరోగ్య సర్వేను సంస్థ కార్యాచరణసమితి సమావేశం

పాట్నా, జూన్ 18

బీహార్ రాష్ట్ర రాజధానిలోనూ పరిధిలోనూ రాష్ట్ర ప్రభుత్వం నడపించిన డాక్టర్ల వేతనాల స్కేళ్ళపై వర్షాలు జరిపి నిమిత్తం బీహార్ ఆరోగ్య సర్వేను సంస్థ కార్యాచరణ సమితి నేడిక్కడ సమావేశ మయింది.

ఈ సమస్యపై సమితి నీలగ్రేవ ఆమోదం పొందలేకపోయిన పరిస్థితిలో జూన్ 29 న జరగనున్న యీ సంస్థ సాధారణ సమావేశంలో యీ సమస్యపై చర్చ జరుగుతుందని దాదాపు 15 వందల మంది బీహార్ డాక్టర్ల వేతనాల పెంపుదలకోసం, యితర సౌకర్యాల కలుగజేసేందుకుగాను మరొక హామీ యిచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

నర్సుపూర్ దగ్గర రైలు ప్రమాదం

అరవల్లి స్టేషనులో రెండు పాసెంజర్ రైళ్ల ఢీకొన్న ఫలితంగా 87 మందికి గాయాలు

మద్రాసు, జూన్ 19

విజయవాడకు 122 కిలోమీటర్ల దూరంలో వున్న అరవల్లి రైల్వేస్టేషన్‌వద్ద గతరాత్రి రెండు పాసెంజర్ రైళ్ళు ఢీకొన్నవలితంగా 87 మంది ప్రయాణీకులు గాయపడ్డారని నేడిక్కడకు అందిన అధికార సమాచారంబట్టి తెలుస్తున్నది.

సైడ్‌మన్‌తోసహా తొమ్మిది మంది నిపైద్య చికిత్సకిమిత్తం విజయవాడ తీసుకొని వచ్చారు.

ఈ ప్రమాదం గురించి మద్రాసులోని దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంబట్టి ఈ విధంగా తెలుస్తున్నది. నిడదవోలు - నర్సాపూర్ పాసింజరు బండి అరవల్లి స్టేషన్‌లో నిలబడివున్నది. నర్సాపూర్ - నిడదవోలు పాసెంజర్ రైలుకు కూడా ప్రమాదవశాత్తు ముందుండి నిలబడి వున్న రైలుకే సిగ్నలు యిచ్చారు. వలితంగా రెండు రైలు ఇంజన్లు ఢీకొన్నాయి.

గాయపడిన వారికి అరవల్లి స్టేషనులో వైద్యచికిత్స చేశారు. ఈ రైలు ప్రమాదం వలితంగా రైళ్లు పట్టాలు తప్పడం గాని, రైల్వే రైలు మార్గం దెబ్బ తినడం గాని జరగలేదనిహాడా ఈ వర్తమానం తెలుపుతున్నది. అరవల్లి రైల్వే స్టేషన్, దక్షిణ రైల్వేలోని విజయవాడ-విశాఖపట్నం సెక్షన్‌లో నర్సాపూరానికి 32 కిలో మీటర్ల దూరంలో వున్నది. ఈ రైలు ప్రమాదం నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగింది. దీనిపై రైల్వే భద్రతకు సంబంధించిన అదికనల్ కమిషనర్ దర్యాప్తు జరుపుతారు.

లాతిహిల్లా - దుమూ బారి రంగంలో పాక్ కాల్పులు

షిల్లాంగ్, జూన్ 19

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతిహిల్లా దుమూబారి ప్రాంతంలో పాక్ సైనికులు ఈ వారమంతా వెడుకు మదుగుగా కాల్పులు కొనసాగినట్లు నేడిక్కడ అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

పాక్ సైనికులు నిన్న ఈ ప్రాంతంలో ఆరు రౌండ్లు కాల్పులు గురువారం నాడు 15 రౌండ్లు కాల్పులు సాగించారు. భారతీయ సైనికులు సాగించిన తిరుగు కాల్పులో ఒక పాక్ సైనికుడు గాయపడినట్లు తెలుస్తున్నది. భారతీయ సైనికులకు ఎలాటి నష్టం జరగ లేదని అధికారవర్గాలవారు చెప్పారు.

గత మాసంలో పాక్ సైనికులు. భారీ మోర్టార్లు గ్రెనేడ్ యంత్రాలతో జరిపిన కాల్పులను భారతీయసైనికులు సమర్థవంతంగా త్రిప్పికొట్టారు. ఈ కాల్పులలో భారీయెత్తున పాకిస్తానీయ సైన్యం జరిగింది.

జూన్ 8 న తేదీన పాక్ సైనికులు భారీ ఎత్తున కాల్పులు జరిపారు.

పాక్ ప్రజల సాయుధ తిరుగుబాటు

పాక్ సైనికులచే వందమందికి పైగా హత్య

శ్రీనగర్, జూన్ 19

పశ్చిమోత్తర పాకిస్తాన్‌లోని దీర్ రాష్ట్రంలో ఇటీవల ప్రజానీకం తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సాయుధ తిరుగుబాటు జరిపారు.

ఈ తిరుగుబాటును అణచడానికి పాక్ సైనిక బలగాలు కిరాతకమైన దాడి జరిపి వందమందికి పైగా స్వాతంత్ర్య యోధులను చంపివేశారు. పెక్కు మందిని గాయపరిచారు.

యుద్ధవిరమణ రేఖ నుండి అలస్యంగా చేరిన వర్తమానం బట్టి ఈ విషయం తెలుస్తున్నది.

మూడు వారాలపాటు సాగిన ఈ సాయుధ తిరుగుబాటు జూన్ మొదటివారంలో అంతమైంది. పాక్ సైనికులకూ, సాయుధులైన ప్రజానీకానికి మధ్య ఈ సమయంలో సంకుల సమరం సాగింది.

దీర్ రాష్ట్రాన్ని స్వతంత్రరాష్ట్రంగా ప్రకటించాలని యీ ప్రజలు కోరుతున్నారు. రాజకీయాలను పాకిస్తాన్ తన సైనిక బలగాలను ఆహామీతంగా అణచి వేయడానికి పూనుకున్నది.

పాక్ సైనిక బలగాలు విడిది చేసివున్న ప్రభుత్వ భవనాలను, ఇతర ప్రాంతాలను ఆక్రమించుకోవడానికి ప్రజలు ప్రయత్నించారు.

ఈ స్వాతంత్ర్య పోరాట యోధులకు స్థానిక ప్రజానీకం సర్వవిధాలా సహకరిస్తున్నారు. స్థానిక ప్రజల పాక్ ప్రభుత్వ అధికార వ్యవస్థను తగులబెట్టి అనేకమందిని కుంగదీశారు.

మూడు వారాలపాటు దీర్‌రాష్ట్రంలో పాక్ ప్రభుత్వ యంత్రాంగాన్ని స్వాతంత్ర్య యోధులూ స్థానిక ప్రజానీకమూ కలిసి సమర్థవంతంగా పెట్టి మూడు చెడుపులు పీరు త్రాగించారు.

చోపాలిన్ లంకాహిల్ ప్రాంతాలలో ప్రజానీకం తీసాయుధసంపర్షణలు జరిగాయి.

ఆస్ట్రియా తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

ఉంచడం గూడా ఆయన యీ ప్రకటనలో చెప్పాడు.

ఈ ప్రకటన నేడు భారతీయ కాలమానం ప్రకారం పాయంత్రం 4-30 గంటలకు ప్రసారమైంది.

బెన్ బెల్లా అరెస్టు?

ట్యూనిస్, జూన్ 19

అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లాను, యీరోజు ఉదయమే తిరుగుబాటువాదులు అరెస్టుచేసినట్లు యిక్కడ వర్తమానం అందింది.

విధానాల్లో మార్పు లేదు

బౌమెడీన్ నూతన ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా నియమించబడిన అబ్దుల్ అజీజ్ బౌతెఫ్లికా తమ ప్రభుత్వ విదేశాంగ విధానంలో ఏలాటి మార్పు వుండదని ఒక ప్రకటన చేశారు. ఈయన గత మంత్రివర్గంలో కూడా యిదేపదవిలో వున్నారు.

అబ్దుల్ అజీజ్ దేశాల బహుళత్వ విధానం ఎదుర్కొంటాం. అలీన విధానం, జాతీయ స్వాతంత్ర్యం యితర దేశాలతో మైత్రి అనే మౌలిక సిద్ధాంతాల్లో మార్పేమీ వుండదు. తమతమ జాతీయ విముక్తికోసం పోరాడే దేశాలకు మా అండదండలుంటాయి అని ఆయన యీ ప్రకటనలో చెప్పారు.

భారత ప్రతినిధుల ప్రయాణం వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 19

ఆసియా, ఆఫ్రికా దేశాల మహాసభలో పాల్గొనేటందుకు రేపు యిక్కడనుండి అల్జీర్స్ బయలుదేరవలసిన భారత ప్రతినిధి వర్గం ప్రయాణం, ఆదేశంలో వచ్చిన పరిణామాల ఫలితంగా నిలిచి పోయింది.

ఈ రాత్రికే బయలుదేరవలసిన అధికారుల జట్టునుకూడా నిలిపివేశారు.

రేపటిలోగా అల్జీరియానుండి కొంత సవరణతో సమాచారం అందవచ్చునని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

జపాన్ ప్రతినిధుల ప్రయాణం వాయిదా

టోక్యో, జూన్ 19

అల్జీర్స్‌లో సంభవించిన రాజకీయ పరిణామాల ప్రభావం ఆఫ్రోఆసియా సభపై ఏ విధంగా పడగలదనే విషయంలో జపాన్ ప్రభుత్వం నిర్ధారణను రాలేకపోతున్నది.

ఈ కారణంగా ప్రభుత్వం తన ప్రతినిధి వర్గాన్ని పంపడమా లేదా అనే మీమాంసలో పడింది.

అయితే ముందు నిర్ణయించుకున్న ప్రకారమే వారు మంగళవారం నాడు బయలు దేరడానికి సిద్ధంగా వుంటారని ప్రకటించారు.

ఆల్జీర్స్‌కు బయలు దేరిన చైనా ప్రతినిధి వర్గం తిరుగుముఖం

కైరో, జూన్ 19

కైరోనుంచి ఆల్జీర్స్‌కు విమానంలో బయలుదేరిన 45 మందితో కూడిన చైనా ప్రతినిధివర్గం ఆల్జీరియాలో సైనిక తిరుగుబాటు

ప్రముఖ ప్రచురణకర్త శ్రీ బొందలపాటి శివరామకృష్ణ మృతి

అకస్మాత్తుగా గుండెపోటు కారణంగా

విజయవాడ, జూన్ 20

ప్రముఖ గ్రంథ ప్రచురణకర్త శ్రీ బొందలపాటి శివరామకృష్ణగారు ఈరోజు ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి తమ స్వగృహంలో మరణించారు వీరు "దివికిలిగుందిరి" వ్యవస్థాపకులు. ఉదయం ఫలహారం తీసుకుంటూ ఉన్నట్లుండి గుండెలో నొప్పిగా ఉందని చెప్పగానే, ఆ చెయిరులో ఒరిగిపోయారు. దగ్గరున్న ఆయన మాతృమూర్తి చూడబడ్డానికి వచ్చారు. వీరి వయస్సు సుమారు 48 సంవత్సరాలు.

వీరికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య, శశికాంతలాదేవి గారు చికిత్సకోసం ప్రస్తుతం మద్రాసులో ఉన్నారు. మామగారయిన ప్రసిద్ధ రచయిత శ్రీ గౌరిశెట్టి వెంకట సుబ్బయ్యగారు ఏలూరు వచ్చి ఇక్కడే ఉన్నారు.

పారిస్ వైమానిక ప్రదర్శనలలో అంతరిక్ష యాత్రికుల కలయిక

పారిస్, జూన్ 20

నిన్న పారిస్‌లో జరిగిన వైమానిక ప్రదర్శనంలో లెఫ్టినెంట్ కర్నల్‌లు జేమ్స్ మెక్‌డివిట్, ఎడ్వర్డ్‌వైట్, రష్యన్ గగన విహారి యూరీ గగారిన్‌లు కరచాలనం చేసుకొన్నారు.

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూంఫ్రీ, రష్యా వ్యవసాయమంత్రి ఆర్కాడి పాంపీడో, సోవియట్ మంత్రివర్గసమితి ఉపాధ్యక్షుడు స్వీర్నోవ్‌లతో కలసి వారు విందు ఆరగిస్తున్నప్పుడూ ప్రదర్శన తిలకించేటప్పుడూ కూడా, ఆస్ట్రోనాట్ (సంతకం)ల కోసమూ, వారిపట్ల తమకుగల ఆసక్తిని వెలడి చేయడంకోసమూ అనేక మంది వారిచుట్టూ పరిగూడారు.

వైమానిక ప్రదర్శన చూడానికి ముందు ముగ్గురు గగన విజేతలూ ఎంతో ఆప్యాయంగా కరచాలనం చేసుకున్నారు.

మధ్యాహ్న సమయంలో గగారిన్ తో తామిద్దరూ సంభాషణలుజరిపామనికర్నల్ వైట్ తెలియచేశారు.

సుమారు 10 నిమిషాలపాటు మాకు అత్యంత స్నేహభావంతో మాట్లాడుకున్నామని కూడా ఆయన తెలియ జేశారు.

మా కక్షణను గురించే ఎక్కువగా మాట్లాడామనికూడా వైట్ తెలియజేశారు.

తాను తిరిగి అంతరిక్షంలోకి వెళ్ళుటకు కక్షణ పోదుకున్నానని గగారిన్ తెలియజేశారనీ. కాని ఆయనను ఎప్పుడు పంపేదీ తెలియజేయలేదనీ కూడా వైట్ తెలియజేశారు.

కారణంగా మధ్యలోనే తిరుగుముఖంవచ్చి, కైరోకు తిరిగి వచ్చినట్లు నేడిక్కడ అధికారిక్యా ప్రకటించాడు.

ఈ చైనా విమానం పెకింగ్ నుంచి బాగ్దాద్ మీదుగా కైరోదేరి, ఇక్కడ కొంత సేపు ఆగి, అల్జీర్స్‌కు బయలుదేరింది.

ఈ విమానం ఈక్కడ గగన సీమలో వుండగానే, అల్జీరియా సైనిక తిరుగుబాటు వార్త కైరోకు చేరడంతో ఇక్కడవున్న చైనా రాయబారి కార్యాలయం వారు వెంటనే వైర్‌లెస్ సందేశం పంపి తమ విమానాన్ని వెనక్కు రప్పించారు.

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల మహాసభకు వెళుతున్న ప్రతినిధి వర్గంలో ఈ 45 మంది సభ్యులు.

తిరుచనాపల్లిలో నెహ్రూ చిత్రప్రదర్శనకు నిన్న మద్రాసు సమాచారశాఖ మంత్రి శ్రీ జి. భువర్గన్ ప్రారంభోత్సవం చేశారు.

నాగార్జునసాగర్ వద్ద మరో వంతెన నిర్మాణం

రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి వెల్లడి

గత సంవత్సరంలో జరిగిన వంతెన ప్రమాదానికి నిర్మాణలోపం కారణం కాదట!

హైదరాబాద్, జూన్ 19

నాగార్జునసాగర్‌వద్ద కృష్ణపై మరొక వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రాష్ట్రపబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

నాగార్జునసాగర్‌వంతెన ప్రమాదంపర్యవేక్షణ కమిటీ సూచనమేరకు ఈ వంతెన నిర్మాణం సాగనుందని దీనికి 60 లక్షం రూపాయల వ్యయం అవుతుందని అందనా చేయబడిందనీ ఆయన అన్నాడు.

నిర్మాణ లోపం కారణం కానట!

ప్రమాదానికి, ముందుగా తయారు చేసిన వంతెన స్థలాలను పరిశీలించినంత వరకు వాటిని చూసినట్లయితే నిర్మాణంలో గాని లోపమేమీ లేదని ఈ ప్రమాదాన్ని దర్యాప్తు చేయడానికి నియమించిన కమిటీ అభిప్రాయం వెల్లడించింది.

నాగార్జునసాగర్ వద్ద కృష్ణపై నిర్మించిన వంతెనను సందర్శించిన 31 సభ్యులతో 15 సభ్యులు గత సంవత్సరం పెద్దదేనను మాసంలో కూలిపోయిన సమయం పాఠకులకు విదితమే.

ఈ సమస్యపై దర్యాప్తు జరిపేందుకు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ సభ్యులు శ్రీ వి. ఎల్. వెంకట్రామన్ అధ్యక్షతన నలుగురు సభ్యులతో ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించారు. ఈ కమిటీ సమర్పించిన నివేదికను నేడిక్కడ అధికార యంత్రాంగ ప్రకటించారు.

ప్రవాహం ఒత్తిడి ఎంత పుంటుందో అందనా లేకుండా ఈ వంతెను అనవసరపు అతిశయంతో కట్టడంవల్ల ఈ వంతెన కూలిపోయిందన్న అభిప్రాయాన్ని కమిటీ వ్యక్తపరచింది.

ఈ అభిప్రాయాన్ని దర్యాప్తు కమిటీని నియమించడానికిపూర్వమే కేంద్రజల విద్యుత్ శాఖామంత్రి శ్రీ కె. యల్. రావు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

10 లక్షల 33 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించడానికి వీలుగా ఈ వంతెనను నిర్మించారని అయితే గత సంవత్సరం పెద్ద వరదలు వచ్చినప్పుడు వరద వచ్చిందని వారి రిపోర్టులో పేర్కొన్నారు.

పౌరహక్కుల సదస్సు

[1 వ పేజీ తరువాయి]

పౌరసత్వ హక్కుల రక్షణ నిమిత్తమై ఒక శాశ్వత సంస్థ ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

వెలా పనిహేమురోజుల క్రితం ఒక పక్షం వారు ప్రత్యేక ప్రయోజనాలను పొందాలనే ప్రయత్నంలో పౌరసత్వహక్కుల మహాసభ అంటూ తనవద్దకు వచ్చారనీ, వీటి స్వరూప స్వభావాలను తాను సక్రమంగానే అర్థంచేసుకొని అప్పట్లో నిరాకరించడం జరిగిందన్నారు.

అన్ని పార్టీలనూ, ప్రజాసంస్థలనూ ప్రాతినిధ్యం వహిస్తున్న పౌర సత్వ హక్కుల మహాసభ రేపటి నుండి జరగడం మొదలవుతుందని అన్నారు.

దేశంలో విపత్కర పరిస్థితి ఉన్నమాట యథార్థమే. అయితే, దేశరక్షణ నిబంధనలు దేశరక్షణకోసం కాక రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగపడుతున్నాయి. పౌరసత్వహక్కులను హరించడానికి ఒక సాధనంగా వినియోగపడుతున్నాయి. ఈ దిశలో దేశరక్షణ-పౌరసత్వ హక్కులనూ రెండునే సమన్వయించాలి.

ఈ మహాసభను ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రముఖమైన స్థానం వుంది. ఇది శాశ్వతం కావాలని కాంక్షిస్తున్నాను అని అన్నారు.

సత్యేనా ప్రసంగం

హైదరాబాద్ ప్రముఖ న్యాయవాది శ్రీ మనోహరరావు సత్యేనా ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

కోర్టులోనేగాక ప్రజారంగంలో కైతం పౌరసత్వ హక్కులకోసం పోరాడడం న్యాయవాదులుగా మా కర్తవ్యం. సాధ్యమైనంత వరకూ దానిని ఆదరిస్తూనే ఉన్నాం.

పౌరసత్వ హక్కుల మహాసభలో పాల్గొనానికి వచ్చిన ఆసేన ప్రజానీకాన్ని చూసి నేను చాలా సంతోషించాను. అయితే మహాసభలోకి వెళ్ళాడానికి పరిధికి చాలా బాధపడ్డాను. అక్కడ కనీసం అహ్వానసంఘ సభ్యులుకూడా నిషేధలేదు వారు 'అతివాదులు' కానివ్వండి, మరేవ్వరైనా కానివ్వండి, ఏలక్ష్యంకోసమైతే ఈ పౌరసత్వ హక్కుల మహాసభను తలపెట్టామో పూర్తిగా వాటికి భిన్నంగా వ్యవహరించారు.

వారి స్థితులు దారికొస్తవేమోనని నేను అక్కడనే వేచి ఉన్నాను. కాని మరింత అధ్వాన్న మయ్యాయి.

పోటీపార్టీవారి బలప్రదర్శన

'వాలంటీర్లు' అనిచెప్పేవారు కర్రలతో బలప్రదర్శనానికి పూనుకున్నారు. దీనితో ఈమహాసభ పౌరసత్వ హక్కుల సదస్సు లక్ష్యం కోసంగాక ఏదో ఒక పక్షం బలప్రదర్శకోస

రేడియో

మంగళవారం, జూన్ 22

శక 1887 ★ ఆషాఢ 1

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం. వా: 6-45 వి. రిలే: 6-55 హరికథ: 7-00 తె. వా: 7-15 పంచరత్నం - భక్తిపాటలు: 7-30 భక్తిసంగీతం: 7-45 మధురిమ: 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాల అక్షర 12-05 ప్రసారసమాప్తి.

12-30 కార్మికులకు: 1-00 వి. రిలే: 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, టిప్స్: 2-10 ఉ. వా: 2-20 జనవరాజ్ రాజగురు: 2-30 హైస్కూళ్ళకు (ఆంగ్లం): 3-00 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 పిల్లల సంగీతం: 7-45 హై. రిలే: 8-00 ఉదయమహలోపల: 8-15 లలితసంగీతం: 8-30 మధురిమ: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అంగ్ల మువ: 9-25 విరామసంగీతం: 9-30 ప్రసార వరసింహశాస్త్రి చారుకథ కాలక్షేపం: 10-30 అం. వా: 10-55 వాతావరణసూచన, ప్రసార సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

495.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం. వా: 6-45 వి. రిలే: 6-55 భక్తిగీతాలు: 7-00 తె. వా: 7-15 పంచరత్నం - భక్తిపాటలు: 7-30 భక్తిసంగీతం: 7-45 మధురిమ: 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాల అక్షర 12-05 ప్రసారసమాప్తి.

12-30 కార్మికులకు: 1-00 వి. రిలే: 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, టిప్స్: 2-10 ఉ. వా: 2-20 జనవరాజ్ రాజగురు: 2-30 హైస్కూళ్ళకు (ఆంగ్లం): 3-00 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హై. వి. వలె: 7-00 తె. వా: 7-15 హైద. వలె: 7-45 రేడియో వార్తావాహిని: 8-00 మీకు కోరిన పాటలు: 8-30 నిపాల్ హుసేన్ ఖాన్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 వి. వరలక్ష్మి: 10-00 సమాచార: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప

205.5 మీ (1130 కిలోసై.)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై.)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై.)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ వలె: 7-45 సంగీత సమా ప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00సమాప్తి.

2.02 మీ (7140 కిలోసై.)

(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె: 12-55 ప్రసారసమాప్తి.

12-30 హై.ఎ.వలె: 2-10 వి. వరలక్ష్మి: 2-20 హై. ఎ. వలె: 3.00 ప్రసారసమాప్తి.

60.12మీ (4980 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-45 గ్రామస్థులకు: 7-30 జానపదగేయాలు: 7-45 హై. ఎ. వలె: 8-30 వి. వరలక్ష్మి: 8-55 హై. ఎ. వలె: 9-15 అభిజ్ఞా అభి ప్రాయం: 9-30 వి. రిలే: 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

241.8 మీ (1420 కిలోసై.)

(60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళగానం: 7-00 తె. వా: 7-15 సంగీత సంధారి: 7-30 వి. వలె: 8-00 అం. వా: 8-05 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12.30 ప్రసారసమాప్తి.

1-00 మధురిమ: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధుర గీతం: 2-10 ప్రసారసమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 సుందరం ఎ. వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు. (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 ఎ. కౌశల్య, ఎ. మయూరి పాట: 7-00 తె. వా: 7-15 వీణ. మధుర 7-30 తమిళనాటిక: 7.45 దేవుడు (తమిళ వలె): 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమువ: 9-30 అనుకూరి సంగీతోత్సవం (తెలుగు వలె): 10-30 అం. వా: 10-35 వి. ఎ. వలె: 11-00 ప్రసారసమాప్తి - జనగణమన.

'ఆకాశవాణి' లో సెకండరీ విద్యార్థుల కార్యక్రమాలు

విజయవాడ, జూన్ 19

ఆల్ ఇండియా రేడియో సెకండరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమాలు 1965-66 సంవత్సరమునకు హైదరాబాదు, విజయవాడ కేంద్రాల నుండి జూన్ 21 వ తేదీ మొదలు ప్రసారం చేయబడతాయి. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారి శ్రీ యస్. బుల్లయ్య 21 వ తేదీన ప్రారంభ ప్రసంగం చేస్తారు.

ఆదివారం 11 వ తరగతికి సోమవారము 8 వ తరగతికి గురువారము కార్యక్రమాలుంటాయి. తెలుగు సాహిత్యచరిత్ర విజ్ఞాన శాస్త్రములలో కార్యక్రమాలు ఉన్నత తరగతులకు మంగళవారము - మధ్యతరగతులకు - పుత్రవారమూ జరుగుతాయి.

విద్యార్థుల కార్యక్రమం గం 11-45 నిమిషములకు ఆరంభ మవుతుంది. ప్రసార వ్యవధి ఇరవై నిమిషములు. ఒకే అంశము ప్రధానంగా ఉంటుంది. తరగతిఉపాధ్యాయుడు ప్రసారమునకు ముందుగను, తరువాతను విద్యార్థులకు ఉపయుక్తమగు సమీక్షించుట కనుకూల మౌతుంది. అంశము విద్యాశాఖ నియమించిన పాఠ్య ప్రణాళికకు సాధ్యమైనంత సన్నిహితంగా ఉంటాయి. ఈ ప్రసారాలు రేడియోను వీక్షించిన విధానములో తరగతిలోని బోధనకు దోహదం కలిగిస్తాయి. వివరాలతో ముద్రించిన పత్రము రేడియోను నెలవారువరకు పాఠశాలలకు సంపబడతాయి."

కువాయిత్ పై దండయాత్రకు బ్రిటిష్ పథకం?

జాతీయసమితి సమావేశంలో చర్చలు

అమృత్సర్, జూన్ 19

కువాయిత్ మీద దండయాత్ర జరపడానికి బ్రిటన్ పథకం వేస్తున్నదన్న విషయాన్ని యూరోజ జాతీయ సమావేశంలో కువాయిత్ జాతీయ సమితి ధృవీకరించిందని కువాయిత్ రేడియో నేటి రాత్రి ప్రసారం చేసింది. "కువాయిత్‌లో పైనిక జోక్యానికి బ్రిటిష్ పథకం" అనే రహస్య పత్రాన్ని కైరో వార్తాపత్రిక 'అల్-అహ్రామ్' యిటీవల ప్రకటించింది.

కువాయిత్ రాజ్యాంగ వ్యవస్థను భంగ కలించే విధంగా వున్న యీ పథకంలోని కొన్ని భాగాలను యీ జాతీయసమితి ఖండిస్తూ వసిస్తితిని గమనించి దర్యాప్తు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని కువాయిత్ రేడియో ప్రకటించింది.

యాత్రసందర్శకులకు పరిమితులు

డీసిల్ ఆయిల్ కొరత కారణంగా

న్యూఢిల్లీ, జూన్ 19

యాత్రా కేంద్రాలకు వెళ్ళే యాత్రికులపై పరిమితులు విధిస్తూ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ ఈ రోజు ఆ దేశాలను జారీ చేసింది. ప్రయాణాలకు డీసిల్ ఆయిల్ కొరతగా వున్నందున వచ్చే వర్షాకాలంలో ప్రయాణాలకు రంగం కలగకుండేమోనన్న భయంవల్ల యీ పరిమితులను విధించినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి సుచేత కృపలానీ ఉత్తర కాశీ జిల్లాలను, అల్మోరా, పౌరీ జిల్లాలను వర్షించింది. ఈ రోజు యాత్రికుడు తిరిగివచ్చిన వెంటనే మరి యాత్రికులు నిలబడిపోయిన యాత్రా కేంద్రాలకు డీసిల్ ఆయిల్ సరఫరా చేయవలసిందిగా ఆయా జిల్లాల మేజిస్ట్రేటులకు శ్రీమతి సుచేత ఆదేశాలు నిచ్చింది.

భారత్ పై పాకిస్తాన్ పత్రికల కట్టుకథలు

న్యూఢిల్లీ, జూన్ 19

కాశ్మీరులోని సోపోర్ ప్రాంతంలోని చనీపురులోనికి భారతసైనికులు తెప్పలలోనికి వెళ్ళి అక్కడ అసమ్మతిదారులు దేశారనీ, అక్కడ నమాజు చేసుకుంటున్న ముస్లింలను తన్నారనీ పాకిస్తాన్ పత్రికలలో ప్రచురిత వార్తలు పూర్తిగా ఆధారరహితమనీ, మోసులోనికి వచ్చిన వారి రోజు ఒక అధికార ప్రకటన తెలియజేశారు.

కేంద్ర రిజర్వుపోలీసు బెటాలియన్ లోపల ఒకప్పుడు పిల్లల దళాన్ని జారీలో కొట్టారని పాకిస్తాన్ పత్రికలు ప్రచురించిన వార్తలు కట్టుకథలు మాత్రమేనని అధికారులు తెలియజేశారు. కాశ్మీరు రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ అటువంటి సంఘటన జరగలేదని. పాకిస్తాన్ పత్రికలలోని వార్తలు వాళ్ళ బుర్రల్లో పుట్టినవి మాత్రమేనని. యిందులో కొంచెం కూడా సత్యం లేదని అయన చెప్పారు.

హిందూస్తాన్, టైమ్స్, ట్రిబ్యూన్, గైడింగ్ లైట్, ఫ్రీ ప్రెస్ జర్నల్ లో భారతీయ సైనికులు 20 మందిని చంపేశారని పాకిస్తాన్ పత్రికలు ప్రచురించిన వార్తలు నిజం కావు. అని ఆ పత్రికలు కల్పించి వ్రాసిన దుష్ప్రచారాలు మాత్రమేనని అయన ప్రకటించి తెలియజేశారు. దిక్కుతోచని ప్రాంతంలో కొంతమంది పారిపోయిన ఆరాటక దళాల కారణంగా 10 మంది మాత్రమే చనిపోయారని ఆయన అన్నాడు.

కాశ్మీరులోయలో అనేక సంఘటనలు జరిగినట్లు పాకిస్తాన్ పరిపాలనలోనుండి పారిపోయి వచ్చిన వారి వలన తెలియవస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు.

ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్ర దేశానికి అన్యాయం

యువజన సంఘాల ఆందోళనకు ప్రదేశ్ యువజనసంఘ ప్రధాన కార్యదర్శి పిలుపు

విజయవాడ, జూన్ 19

ఐదవ ఉక్కు కర్మాగారం విషయంలో ఆంధ్ర దేశానికి అన్యాయం జరుగనున్న దృష్ట్యా ఆంధ్ర యువకులు ఆందోళనకు ఉపక్రమించాలని కోరుతూ ప్రదేశ్ యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావుగారొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

"ప్రణాళిక ధ్యేయాల్లో ప్రాంతీయ అసమానతలను తొలగించటం ఒక ప్రధాన అంశం. మూడు ప్రణాళికలు ముగియవస్తున్నా ఆంధ్రకు సంబంధించినంతవరకు యీ విషయంలో కేంద్రం ఏమాత్రం శ్రద్ధచూపలేదు పైపెచ్చు ఎన్నటికన్నను పక్షపాతబుద్ధితోనే వ్యవహరిస్తూ వస్తున్నది.

విశాఖలో మెర్చెంట్ షిప్ ఇంజన్, రైల్వే వ్యాగన్ బిల్డింగ్, బోధన్‌లో సూపర్ ఫాస్ఫేట్, హైదరాబాద్‌లో రసాయన్ పరిశ్రమలు కాకుండా, నాల్గవ ఆంధ్రప్రదేశ్ యేర్పడుతుందనగా ఎగాలో 5 వ ఉక్కు పరిశ్రమ స్థాపించాలని కోరినిచూడా.

కాని నేటి పత్రికా వార్తలదూస్తుంటే 5 వ ఉక్కు కర్మాగారం హోస్పేటకు పోయేటట్లుగా వుంది. ఇదేనిజమైతే అంధ్రులు ఇంతకంటే అన్యాయం వేరేవుండదు.

పెద్దఎత్తున ఆందోళన చేస్తేనేగాని ఏదీ కేంద్రంనుండి సాధించడం సాధ్యంకాదు అనే అనుమానం గోదావరిపై రోడ్, రైలు బ్రిడ్జి ఆందోళన తర్వాత మరింత దృఢపడుతూంది.

అందుచేత ఆంధ్ర ప్రజానీకం ప్రత్యేకంగా యువలోకం 5 వ ఉక్కు కర్మాగారంపై ఎడతెగని ఆందోళన చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

యువజనసమాఖ్యలాలన్నీ భారతప్రధాన మంత్రికి భారీపరిశ్రమలమంత్రికి విజ్ఞాపనలో 5 వ ఉక్కుపరిశ్రమను స్థాపించాలనే టెలిగ్రాములో మనవలసిందిగా వివిధ రూపాలలో ఆందోళనకు సిద్ధంగా వుండవలసిందిగా కోరుతున్నాను.

ఉప్పు తినడమే జలుబుకు ప్రధాన కారణమట

ఒక భారతీయ వైద్య పరిశోధక బృందం వెల్లడి

లండన్, జూన్ 18

మామూలుగా వచ్చే జలుబుకు ఉప్పు కారణమై వుంటుందని ఒకభారతీయవైద్యుడు, ముగురు భారతీయవైద్యపరిశోధకులు నేడిక్కడ తెలియజేశారు.

డా॥ ఎ. వి. వైద్య, ఆయన సహపరిశోధకులు ప్రొ॥ యం. ఎస్. కౌరా శ్రీ జయకృష్ణయ్, శ్రీ యు. కె. సేథీలు పై విషయం తెలియజేశారు.

"ఎంతో కాలంగా దీనికి మూలకారణం హిస్టమిన్‌లని చెప్పబడుతోంది. కాని అది కేవలం ప్రయోగశాలలోనే మాత్రమేకాని, చోదనలు కావు. ఉప్పునుతినడంవల్లనే, కొంతకరకు పనికిరాని జలుబు కలుగుతోందని వారు తేలియజేశారు.

ఇద్దరు వెద్దవాడు, ఇద్దరు పిల్లలూ తరచు జలుబుతో బాధపడుతూవుంటే, వారు ఉప్పు తీసుకుంటూ ఆహారం తినటంవల్ల గత 6 మాసాల నుండి 14 మాసాంతరమూ జలుబులేకుండా సుఖంగా వున్నారు.

'ఉప్పు వేసక ఆహారం వెద్దలకు ద్వారా పిల్లల్లో జలుబు కలుగజేయవచ్చు" అని డాక్టరు చెప్పారు.

వీరు హైదరాబాదులోని జి. యస్. మెడికల్ కళాశాల ఫార్మకాలజీ విభాగంలో పని చేస్తున్నారు.

రాష్ట్రపతితో ఆరబ్ కొత్తరాయబారి భేటీ

అస్వస్థతతో ఆస్పత్రిలో అందచేత

న్యూఢిల్లీ, జూన్ 19

జాతీయ అరబ్ ఫెడరేషన్ రంగాలలో భారతీయ అరబ్ రిపబ్లిక్ దేశానికి సంబంధించిన విషయాలలో సన్నిహిత సంబంధాలున్నాయనీ, నేడిక్కడ భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ అన్నారు. దక్షిణ అరేబియాలో కొత్త రాయబారిగా వచ్చిన ఎ. ఎ. ఎల్ సాగఫ్ అల్ అలీ తన అర్హతాపత్రాలను శ్రీ రాధాకృష్ణనుసమర్పించారు.

కాశ్మీర్, పాకిస్తాన్ నిష్పక్షపాతమైనవి. కాశ్మీర్ పై పాకిస్తాన్ ప్రత్రికలు ప్రచురించే కథనాలు, ఆక్రమణ ప్రచారం చేస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు.

ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితాలు ప్రకటించబడని వీరులపాడు హైస్కూలు

వీరులపాడు, జూన్ 18

కృష్ణాజిల్లా వీరులపాడు హైస్కూలులో ఎస్. ఎస్ ఎల్ సి. పరీక్షలకు హాజరైన విద్యార్థుల పరీక్ష ఫలితాలు యింకనవరకూ ప్రకటించలేదు. దీనికి కారణం రికిషేషు పుస్తకాలు ఎస్. ఎస్.ఎల్.సి. బోర్డుకు యింతవరకూ పంపకపోవడమని తెలుస్తున్నది. హెడ్‌మాస్టరు సెలవులో వున్నారు. ఇన్‌స్పెక్టరు హెడ్‌మాస్టరు ఆత్రత. అసమర్థత వల్ల యిలా జరిగిందని తెలుస్తున్నది. ఫలితంగా ఉన్నతవిద్య నభ్యసించే విద్యార్థులు నష్టపోతున్నారు. ఒక ప్రక్కన కాలేజీలో సీట్లు దొరకని పరిస్థితులలో యీ విద్యార్థులు ఒక సంవత్సరం యింటివద్ద వృధాగా వుంచవలసి వస్తున్నది. ఈ కారణమువలన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

అందువలన అధికారులు వెంటనే కదలి 1. విద్యార్థులకు వెంటనే రికిషేషు అందజేయాలనీ, 2. కాలేజీలలో సీట్లు యీ విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనీ, 3. దీనికంతటికీ కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవలసిందనీ గ్రామస్థులు కోరుచున్నారు.

(ఎ. వి.)

దక్షిణవియత్నాంలో కొత్త ప్రభుత్వానికి అమెరికా స్వాగతం

వాషింగ్టన్, జూన్ 19

దక్షిణ వియత్నాంలో నిన్న దళాధిపతి ఎయిర్ మార్షల్ కాంకీ నాయకత్వాన ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి అమెరికా విదేశాంగశాఖ నేడు స్వాగతం చెప్పింది.

జాతీయ విమోచన సంఘటనను వ్యతిరేకంగా పోరుసాగిస్తున్న ఉమ్మడి పోరాటంలో కాంకీ ప్రభుత్వం తమతో పూర్తిగా సహకరిం దగదని అమెరికా విదేశాంగశాఖ ఆశిస్తున్నట్లు ఆ ప్రకటనలో నేడన్నారు.

వియత్‌నాంగాను వ్యతిరేకంగా సాగిస్తున్నదని చెప్పబడుతున్న యుద్ధం అతిక్లిష్టమైన దశలో పడిన తరుణంలో, దక్షిణ వియత్నామ్‌లో రాజకీయ సంక్షోభం ఏర్పడ్డానికి ఉపకరించిన పాలకవర్గాలు సంతసిస్తున్నాయని ఇక్కడ రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

మంగళగిరిలో బియ్యం, కిరసనాయిలు కరువు

మంగళగిరి, జూన్ 19

గుంటూరుజిల్లా మంగళగిరిలో గత పదిరోజులుగా కిరసనాయిలు కరువు ఏర్పడ్డది. దీపజ్యోతులలో కాయకిరసనాయిలు అరీసు ఒక రూపాయి కరవు అమ్ముకున్నది.

అనేక పేదలు దాలు, రొట్టెలు, అయిదవ దీపాలలో కాలక్షేపం చేస్తున్నది.

పెద్దవి కరువుకోపాలు, ఆహార కరువు కూడ వ్యాపించింది.

గత రెండోరోజులుగా మంగళగిరి చుట్టుపక్కల నుంచివచ్చే బియ్యాన్ని అక్రమరవాణా పేరుతో ఉద్యోగులుపట్టుకొని కేసులు పెడుతున్నారు. కాని సక్రమ రవాణాకు వారెటువంటి బాధ్యత వహించకపోవటం వలన మంగళగిరిలో ఏర్పడ్డిన బియ్యం కొరకని స్థితి ఏర్పడ్డది. మార్కెట్టులో సొన్నటి స్థితిలోనే మాత్రం పరుగుపుట్టి నేరకుండియు బియ్యం విక్రయిస్తున్నారు. ముప్పైవేల జనాభాగల మంగళగిరికి ఆ సొన్నటి పరిస్థితిని కల్పించి బియ్యం సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

చియ్యేడు మిడిల్‌స్కూల్ హెడ్మాస్టర్ అశ్రద్ధ

పూలకుంట, జూన్ 19

అనంతపురం తాలూకా చియ్యేడుగ్రామంలో జిల్లాపరిషత్తువారు మూడు సంవత్సరాల క్రితం ఒక మిడిల్ స్కూలును ఏర్పాటు చేశారు. స్కూలుతోబాటే సి.పి.యస్.వాయుపనేవారు హెడ్మాస్టరుగా వచ్చినారు. తమకు గ్రామానికి వచ్చిన కొత్తలో శ్రద్ధతో చదువు చెప్పినాడు. మొదట ఒక సంవత్సరంపాటు యిష్టపడి ఉపాధ్యాయులే దాగా కష్టపడి పనిచేసినారు. కాని తర్వాత రానురాను చదువుతగ్గిపోయింది. టీచర్లలో పరస్పరం స్పర్థలు ఎరిగి చదువు తగ్గి యీసారి పరీక్షల్లో ఎక్కువమంది పిల్లలు ఫెయిలయినారు. ప్రస్తుత హెడ్మాస్టరును మార్చాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

మణిపూర్‌లో ట్రెజరీ దోపిడికి నాగాల ప్రయత్నం

ఇంఫాల్, జూన్ 11

అస్సాం రాష్ట్రంలోని నాగా జిల్లాను అనుకొని వున్న మణిపూర్ ఏరియాలో ఏరిదాం సబ్ ట్రెజరీని నాగాయోధులు ముఠా దోపిడీకాని ప్రయత్నించిందని రోజు ఇంఫాల్ అధికార సమాచారం ద్వారా తెలుస్తోంది.

సబ్ ట్రెజరీ రాకలాడాన్ని పాయిగ్రామస్థులు. వారిలో సుమారు ఎనిమిది మంది ఆయుధాలతో వచ్చి దోపిడీకి